విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 05, నవంబర్ 2024

జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

- తహసీల్దార్ కార్యాలయాలకు కదం తొక్కిన ఎర్రసైన్యం
- ఎకరాకు రూ.30 వేలు పరిహారమివ్వాలి
- పంట రుణాలను రద్దుచేసి, తక్షణమే కరువు సహాయ చర్యలు చేపట్టాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ ..

విశాలాంధ్ర–శింగనమల : సీపీఐ ఆధ్వర్యంలో శింగనమల మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర సిపిఐ మండల కార్యదర్శి డిచిన్నప్ప యాదవ్ అధ్యక్షతన సోమవారం కరువు మండలంగా ప్రకటించాలని ఆందోళన నిర్వహించారు. ముఖ్య అతిథి సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ జిల్లాలో కరువు విలయ తాండవం సృష్టిస్తోందని, ఐదారు ఏళ్ల నుండి వర్షాలు రాకపోవడంతో లక్షలాది ఎకరాలలో వేసిన పంటలు చీడపీడలతో పూర్తిగా దెబ్బతిని లక్షలాది రూపాయల పంట నష్టం జరిగిందన్నారు. జిల్లాలో 31, మండలాలో పూర్తిగా కరువు ఏర్పడిందని, మరొపక్క హెచ్ఎల్సి కెనాల్‌కు అధునికీకరణ లేక ఆయకట్టు కింద వేసిన పంటలు బీళ్ళుగా మారిపోతున్నాయని మండిపడ్డారు. హంద్రీనీవా నుండి సక్రమంగా నీళ్ళు వచ్చే పరిస్థితి లేదని, చివరకు పశువులకు కూడా పశుగ్రాసం దొరకని పరిస్థితి నెలకొందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులు వ్యవసాయ పనులులేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నా ప్రభుత్వాల నుండి ఎలాంటి సహకారాలు అందించలేదని మండిపడ్డారు. జిల్లా అంతటా కరువు అలముకొంటే కేవలం 7 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం తగదని, తక్షణమే ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి జిల్లా అంతటినీ కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు, ఆహార పంటలకు ఎకరాకు 25 వేలు, అగ్రికల్చర్ పంటలకు ఎకరాకు 50 వేలు, హార్టికల్చర్ పంటలకు ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ¬ బోరు బావులకు స్మార్టు మీటర్లు బిగించే ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని కోరారు, కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, సిపిఐ మండల సహాయకార్య దర్శి తరిమెల రామాంజనేయులు, ఏపీ రైతు సంఘం నియోజక వర్గ అధ్యక్షులు మధుయాదవ్, చేనేత సంఘం మండల కార్యదర్శి మధు, రైతు సంఘం మండల కార్య దర్శి, చంద్రశేఖర్, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, ఓబులపతి, మునిస్వామి రామసుబ్బా రెడ్డి, నాగ బయన్న, ప్రభాకర, చెన్నప్ప, తాతయ్య, లక్ష్మ రంగయ్య, సుం కన్న, దుబ్బన్న,దైవయత్నం వెంకట్ రాముడు రూప్లానాయక్, జయరాం నాయక్, చిదంబరప్ప, సురేష్ పాల్గొన్నారు.

బొమ్మనహాల్‌లో కరువు విలయతాండవం

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: బొమ్మనహాళ్లిని కరువు మండలంగా ప్రకటించాలని సోమవారం తాహసిల్దార్ మునివేలుకు సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు నాగార్జున ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. జిల్లాలో 31 మండలాలకు గాను 7మండలాలు మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. వేరుశనగ. మొక్కజొన్న. కంది.పత్తి. వరి, జొన్న సజ్జ. పండ్లు కాయగూరలు పంటల రైతులు పూర్తిగా నష్టపోగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి 90 హెక్టార్లు మాత్రమే పంట పొలాలు దెబ్బతిన్నాయని నివేదిక ఇవ్వడం దారుణం అన్నారు. ముఖ్యంగా రాయదుర్గం నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని ఇక్కడ కరువు తాండవిస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగర్జున, ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి నరసింహులు, రైతు సంఘం అధ్యక్షులు తిప్పే స్వామి, కృష్ణ, రామాంజనేయులు, మల్లప్ప, ప్రకాశ, వసిగి రప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.30 వేలివ్వాలి

విశాలాంధ్ర–యాడికి(పెద్దవడుగూరు): జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం, పంట రుణాలను రద్దుచేసి తక్షణమే కరువు సహాయ చర్యలు చేపట్టాలని సిపిఐ సీనియర్ నాయకుడు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్, సిపిఐ పార్టీ నాయకులతో కలిసి సోమవారం పెద్దవడుగూరు మండల పరిధిలోని అప్పేచెర్ల గ్రామ సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. లక్షలాది ఎకరాల్లో వేసిన పంటలు చీడపీడలతో పూర్తిగా దెబ్బతిని రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్ట పోయారని పేర్కొన్నారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలారంగస్వామి, రైతు సంఘం నియో జకవర్గ కార్యదర్శి ఆదినారాయణయాదవ్, సిపిఐ నాయకులు నారాయణ స్వామి, అల్లాబకాష్ చిన్నగంగులు పాల్గొన్నారు.

పెట్టుబడి రాయితీ ఇవ్వండి

విశాలాంధ్ర–యాడికి: మండలవ్యాప్తంగా అన్నదాతలకు పెట్టుబడి రాయితీ కింద అన్నదాత సుఖీభవ రూ.20 వేలను వెంటనే అందించాలని కోరుతూ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్ డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల చీడపీడలతో అన్ని పంటలు దెబ్బతిని రైతులకు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. అప్పుల పాలైన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క అరకొర పంటలు, గిట్టుబాటు ధర లేక కుటుంబాలు నడవటం లేదన్నారు. రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాము లు, ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు రైతు సంఘం నాయకులు ఆదినారాయణ యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు గరిడీ శివన్న, బందారు రాఘవ, కుళాయి రెడ్డి,వెంకటస్వామి, ఆంజనేయులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జిల్లా మొత్తాన్ని కరవు ప్రాంతంగా ప్రకటించాలి

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: ప్రస్తుత ఖరీఫ్‌లో జిల్లా అంతటా కరవు నెలకొందని, రైతులు పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని రైతాంగాన్ని ఆదుకొనడంతో పాటు జిల్లా అంతటా కరవు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండుతో సోమవారం బుక్కరాయసముద్రం మండల సిపిఐ ఆద్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి హాజరై మాట్లాడుతూ రైతులు అప్పులు చేసి ఖరీఫ్ పంట సాగు చేస్తే సకాలంలో వర్షాలు పడక పంటలన్నీ దెబ్బతిన్నా రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఏడు మండలాలను కరవుగా ప్రకటించడం అన్యాయమన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, భీమా సకాలంలో అందించాలనే డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, రామాంజనే యులు, రాము, మద్రిస్వామి, తిరుపతయ్య, నాగేంద్ర, సద్దాం, నరేంద్ర పాల్గొన్నారు.

పామిడి మండలాన్ని ఆదుకోండి

విశాలాంధ్ర–పామిడి : పామిడిని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఉపాధి హామీ కూలీలను ఆదుకోవాలని తాహసిల్దార్ శ్రీధర్ మూర్తి వారి కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యకర్త సభ్యుడు రహీం, మండల అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు జిల్లాలో ఖరీఫ్ లో అతివృష్టి, అనావృష్టి వల్ల సాగు చేసిన పంటలు పూర్తిగా నష్టపోయారని, కూలీలకు ఉపాధి హామీ ద్వారా అదనపు పని 200 దినాలు కల్పించి రూ.600లకు తక్కువ కాకుండా వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భారతి, మారుతి, వెంకటమ్మ, మహబూబ్ బాషా, నాగయ్య పాల్గొన్నారు.

రైతులకు చేయూతనివ్వండి

విశాలాంధ్ర–గుత్తి: తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సీపీఐ మండల కార్యదర్శి రాందాస్ మాట్లాడుతూ అబద్ధపు వాగ్దానాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నట్టేట ముంచుతున్నాయన్నారు. అనంతపురం జిల్లాలో 31 మండలాలు కరువు కోరల్లో కొట్టుమిట్టాడుతున్నా ఏడింటిని మాత్రమే కరువు మండలా లుగా ప్రకటించడం మిగతా మండలాలను విస్మరించడం అన్యాయం అన్నారు. గుత్తి తహసిల్దార్ ఓబిలేసుకి వినతిపత్రం అందజేశారు. గుంతకల్ నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు వెంకటరాముడు, సిపిఐ గుంతకల్ నియోజక వర్గం సహాయ కార్య దర్శి రమేష్‌బాబు, మండల కార్యదర్శి జిరామదాసు, మండల సహాయ కార్యదర్శి నర సింహయ్య, పట్టణ సహాయ కార్యదర్శి ఆటో నజీర్, సీనియర్ కామ్రేడ్స్ రామకృష్ణ, వన్నూరు సాబ్, వెంకటేష్, మల్లి పాల్గొన్నారు.

కూడేరు మండలాన్ని విస్మరించడం దారుణం

విశాలాంధ్ర–కూడేరు: సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో ఎంఆర్‌ఓ. కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సిపిఐ తాలూకా కార్యదర్శి జే.మల్లికార్జున మాట్లాడుతూ దేశంలోనే అత్యల్ప, వర్షపాతంలో రెండో స్థానంలో ఉన్న జిల్లాలో కూడేరు మండలం మరీ దారుణమైన వర్షపాతం కల్గి ఉందన్నారు. ఇలాంటి మండలంను కరువు మండలంగా ప్రకటించక పోవడం శోచనీయం అన్నారు. అదును దాటిన తరువాత వచ్చిన వర్షాలుకు వేసిన పంటలు పండక పూర్తిగా నష్ట పోయారన్నారు. వెంటనే కరువు మండలంగా ప్రకటించి. రైతులరుణాలను రీ.సెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, సీనియర్ నాయకులు రమణ, ముట్టల శ్రీరాములు, రమణప్ప, మాలరాయుడు, మంచినీళ్ల వరప్రసాద్. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ విధానాలు వద్దు

విశాలాంధ్ర–తాడిపత్రి: స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని తహసిల్దార్ రజాక్ వలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాన్ని టిడిపి కూటమి కూడా కొనసాగిస్తోందని, జిల్లాలో అన్ని మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీరాములు వృత్తిదారు సంఘం నియోజకవర్గ కార్యదర్శి సాలవేముల సూరి ఏఐటీయూసీ నాయకులు ఉమాగౌడ్, రవి, రమణ పాల్గొన్నారు. .

బ్రహ్మసముద్రంలో ..

విశాలాంధ్ర–బ్రహ్మసముద్రం: బ్రహ్మసముద్రం మండలాన్ని కరువు మండలంగా సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఆ పార్టీ నాయకులతో కలిసి తాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలోనే అత్యధికంగా వెనకబడిన బ్రహ్మ సముద్రం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని పేర్కొన్నారు.

రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర–కణేకల్లు: రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి ఎం.గౌస్ పీర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముల్లా శర్మాస్‌వలి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎమ్మార్వోకి వినతిపత్రం సమర్పించారు. కంది, జొన్న, సదా, మొక్కజొన్న, మిరప, టమోట పత్తి ఇలాంటి అనేక పంటలు అప్పుచేసి పెట్టుబడ పెట్టారన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో పెద్ద వర్షాలు, గాలిరావడం తో కొన్ని చెట్లు విరిగిపోయి, కొన్ని చెట్లు నేలకు ఒరిగాయి, కొన్ని చెట్లు కూలిపోవడం జరిగిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున నష్టపోయి ఉంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనంతపురం జిల్లాలో కేవలం 7 మండలాలని కరువు మండలాలుగా ప్రకటించడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో కనేకల్ మండల కార్యదర్శి ఎంగౌస్ పీర్, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు కార్యదర్శ ముళ్ళ శర్మాస్ వలి, మండల సహాయ కార్యదర్శి ఎస్ బషీర్, అహ్మద్, ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎస్ హెచ్ షఫీ, ఏపీ రైతు సంఘంమండల కార్యదర్శి జెదాదా పీర్, కనేకల్ పట్టణ సహకార దర్శి అనిమేష్, మాల్యం శాఖ కార్యదర్శి పి చంద్ర హుస్సేన్, సిపిఐ కార్యకర్తలు ఆసిఫ్, నాగరాజు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవడంలో విఫలం

విశాలాంధ్ర–ఆత్మకూరు: జిల్లా రైతాంగాన్ని ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విపలమయ్యాయని సిపిఐ, రైతు సంఘం కౌలు రైతు సంఘం సనప నీళ్లపాల రామకృష్ణ అన్నారు. ఆత్మకూరు మండలంతో పాటు జిల్లాలోని అన్ని మండలాలను తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయకచర్యలు ప్రకటీంచాలన్నారు. కూటమి ప్రభుత్వం అన్నదాత పథకం కింద రూ.20 వేల పంట సహాయం చేయాలన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి మాట్లాడుతూ ప్రకృతి వైఫల్యం, పాలకుల శాపం వల్ల అనంత జిల్లా రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి.రామాంజనేయులు, మండల సమైక్య మండల నాయకురాలు సరస్వతి, రైతులు ఓబులేసు, ఆదెప్ప, గోపాల్ నాయక్, తులసి నాయక్, సర్దానప్ప, వెంకటేష్ నాయక్, సిపిఐ నాయకులు మల్లికార్జున, తొలిసేనాయక్, పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలో

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్: ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం సెట్టూరు, కుందుర్పి, కంబదూరు, బ్రహ్మసముద్రం ఐదు మండలాలు లేకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం ఆర్డిఓ ఆఫీస్ ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి ఆర్డిఓ కిషోర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకర్గ కార్యదర్శి గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు, పట్టణ కార్యదర్శి ఓంకార్‌లు మాట్లాడుతూ అనావృష్టి, అకాల వర్షాల వల్ల నియోజకవర్గంలో వర్షాధార పంటలతో పాటు టమోటా, పండ్ల తోటలతో పాటు ఇతర పంటలు తీవ్రంగా నష్టపోయాయి అన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బుడెన్ ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి నవీన్, నాయకులు సునీల్ శీనా తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు మండలాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర–శింగనమల(పుట్లూరు): పుట్లూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఐ మండల కార్యదర్శి డిపెద్దయ్య ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్లూరు మండల వ్యాప్తంగా అదును తప్పి వచ్చిన వర్షాల వల్ల పంటలు సరిగ్గా పండలేదని, ప్రతి ఎకరాకి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యకాసం నియోజవర్గ అధ్యక్షులు పెద్దిరాజు, పెద్దన్న, నాగేంద్ర, ఓబుళపతి, బాలు, నారాయణ, సురేంద్ర, దావీదు, దేవుడు, బాల రంగప్ప, చిన్న కులాయప్ప, ఓబులమ్మ, చిన్న ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అంతటా కరువు తాండవం

విశాలాంధ్ర–గుంతకల్: పట్టణంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నియోజకవర్గం ఇన్‌చార్జి వీరభద్ర స్వామి మాట్లాడుతూ జిల్లాలో కరువు తాండవిస్తుందని జిల్లా రైతులను ఆదుకోని జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరారు. జిల్లాలో 31 మండలాలు కరువు కోరల్లో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సిపిఐ నాయకులు రాము రామాంజనేయులు యాదవ్, గోపీనాథ్, మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయండి

వ్యకాసం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు పూర్తి కావస్తున్నప్పటికి సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షు, కార్యదర్శి రంగయ్య, కేశవరెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం వ్యకాసం ఆధ్వర్యంలో కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ప్రతి విద్యార్థికి రూ.15 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థిక సహాయం అర్హులైన మహిళలకు నెలకు రూ.1500లు అందించడంతో పాటు ఇంటింటికి రక్షిత తాగునీరు, ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లు పేదలను సంపన్నులను చేసే దిశగా పీపీపీ పథకాలు, మహిళా సంక్షేమం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను 3 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు పాడి పరి శ్రమకు సంబంధించిన పేదలకు పశువులు కొనుగోళ్లు, దాణా, మందు కొనుగోళ్లపై సబ్సిడీలు, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యం, గోకులాలు ఏర్పాటు, పశువులు మేత కోసం బంజరు భూములు కేటాయింపు, వ్యవసాయ కూలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాయితీలు, సంక్షేమ పథకాలు పథకాల అమలు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వ్యకాసం రాష్ట్ర కార్యదర్శి బి.కేశవరెడ్డి, జిల్లా అధ్యక్షులు టి.రంగయ్య, గిరిజన సమాఖ్య నాయకులు వైఎల్ రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు వీటి తిరుపాలు, పెరుగు సంగప్ప, బండారు శివ, సూర్య నారాయణ ఆచారి పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థుల సమస్యలపై భారీ ధర్నా

117 జీవోను రద్దుచేసి జిల్లాలో ఓకే పరీక్ష నిర్వహించాలి... ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర–అనంతపురం: డీఎస్సీ ఎస్జీటీ పోస్టులు 180 నుంచి 1000కు పెంచాలని, 117 జీవోను రద్దు చేసి జిల్లాలో ఒకే పరీక్ష నిర్వహించాలని పరీక్ష గడువు మూడు నెలలకు పెంచుతూ జిల్లాలో ఎన్ని పోస్టులు ఉన్నాయో దాని పైన స్పష్టమైన శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అనంతపురం ఉమ్మడి జిల్లాల డీఎస్సీ అభ్యర్థులు ఏఐవైఎఫ్ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ ధర్నా చేపట్టారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి.సంతోష్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నూరుళ్ళ డీఎస్సీ అభ్యర్థులు మాట్లాడుతూ... ఐదేళ్లలో ఒక్క ఉపా ధ్యాయ పోస్టును కూడా ఇవ్వకుండా గడిచిన పాలకులు కాల యాపన చేశారన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మన రాష్ట్రంలో ఇప్పటికే టెట్ ఎగ్జామ్ నిర్వహించారన్నారు. డీఎస్సీ కోసం విధివిధానాలు రూపొందిస్తున్నారని విన్నామనీ కానీ రాష్ట్రంలోనే అతి పెద్ద కరువు జిల్లా అయిన అనంత పురం జిల్లాలో కేవలం 182 ఎస్జీటీ పోస్టులు మాత్రమే ఉన్నాయని జూన్‌లో ఒక పత్రికలో వచ్చిందన్నారు. అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ జిల్లాకు కనీసం 1000 ఎస్జీటీ పోస్టులు కేటాయించాలని జిల్లాకు ఒక పరీక్షను నిర్వహించాలన్నారు. జీఓ 117 రద్దు చేసి మరిన్ని ఉపా ధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని, ఏకోపాధ్యాయ పాఠశా లలో ద్వితీయ ఉపాధ్యాయుని నియామకం చేపట్టాలని ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడిని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు సంతోష్ కుమార్ ఏఐవైఎఫ్ జిల్లా నాయ కులు మోహన్ శ్రీనివాస్, డివైఎఫ్ఐ బాలు విజయ్ డీఎస్సి అభ్యర్థులు ముజీబ్, రాము, విష్ణువర్ధన్ శ్రీధర్‌రమేష్ చౌదరి మనోహర్, అనిత,రమ్య 700 వందల డీఎస్సి అభ్యర్థులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర–రాయదుర్గం అర్బన్: ఈనెల 27, 28, 29 30వ తేదీలలో విజయనగరంలో నిర్వహిస్తున్న ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర మహాసభలు నవంబర్ నిర్వహిస్తున్నామని. ఈ మహాసభలు జయప్రదం చేయాలని నియోజకవర్గ అధ్యక్షులు శశి కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేశారు. శశికుమార్ మాట్లాడుతూ, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని బ్రిటిష్ పరాయి వలసవాదులను తరిమికొట్టాలని వీరోచిత పోరాటం చేసి దేశానికి అంకితం ఇచ్చిన భగత్ సింగ్, రాజ్ గురు, సుగుదేవ్, వారి ఆశయాల సాధన కోసం ఏర్పడిందే ఏఐఎస్ఎఫ్ అన్నారు దేశ బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని గత కొన్ని దశాబ్దాలుగా పోరాడు తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలలో భాగంగా అనంతపురం జిల్లా సెంట్రల్ యూని వర్సిటీ కడప ఉక్కు పరిశ్రమ పెట్రోలియం యూనివర్సి టీలకు నిధులు కేటాయించాలని తెలిపారు. అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న నరేంద్ర మోడీ మాటలు ప్రభుత్వం గాలికివదిలేసిందని రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేసి ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి విద్యార్థులను పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలు విజయనగరంలో రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు విద్యార్థులు తరలివచ్చి ఈ నిర్మాణ మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలుచేయాలి

విశాలాంధ్ర–అనంతపురం రూరల్ : కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ను తక్షణం అమలు చేయాలని కోరుతూ..అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య యన్‌యఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో అనంతపురం యంపి అంబికా లక్ష్మీనారాయణకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో వినతి పత్రం అందచేస్తూ.. రిజర్వేషన్ల అమలుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అనంతపురం జిల్లా, అధ్యక్ష, కార్యదర్శులు పార్వతి ప్రసాదు, పద్మావతి, నగర అధ్యక్షులు జానకి, సింగనమల నియోజకవర్గ కార్యదర్శి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓగా గుత్తా కేశవ నాయుడు



విశాలాంధ్ర–అనంతపురం రూరల్ : అనంతపురం రెవెన్యూ డివిజనల్ అధికారిగా గుత్తా కేశవ నాయుడు సోమవారం కార్యాలయం బాధ్యతలు స్వీకరించారు . అయన గతంలో జిల్లాలో వివిధ హోదాల్లో సేవలందించారు. తిరిగి మళ్ళీ ఆర్డీఓగా జిల్లా ప్రజలకు సేవాచేసే అవకాశం వచ్చిందన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నేరుగా సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్: కళ్యాణదుర్గం పట్టణంలోని గల టీ సర్కిల్‌లో రమేష్ అనే యువకుడు ఆదివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. మృతుడు రమేష్‌కు తల్లి, అక్క ఉన్నారు. మృతుని వివరాలు పోలీసుల విచారణలో తేలయాల్సి ఉంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపడతామని తెలిపారు.

రాష్ట్ర హెూం శాఖ మంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర అనంతపురం : అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న అలెగ్జాండర్ హెూటల్లో సోమవారం సాయంత్రం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర హెూం వ్యవహారాలు విపత్తు నిర్వహణశాఖ మంత్రివర్యులు వంగలపూడి అనితని కలెక్టరు వినోద్ కుమార్.వి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించి ఘన స్వాగతం పలికారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీసు శిక్షణా కళాశాలలో పి టి సి మైదానంలో 2023 బ్యాచ్‌కు చెందిన డీఎస్పీల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఉన్నారు.

రేషన్ కార్డుదారులు ఉచిత గ్యాస్‌కు అర్హులే

విశాలాంధ్ర–నార్పల : రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి లబ్ధిదారులు అందరూ ఉచిత గ్యాస్ కి అర్హులేనని సి ఎస్ డి టి చంద్రకళ తెలిపారు. మండలంలోని రేషన్ కార్డుల లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఉచిత గ్యాస్ కోసం ఎటువంటి దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వారి వారి అకౌంట్లో మూడు సిలిండర్ల డబ్బులు జమవుతాయని తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా సరుకులు సక్రమంగా పంపిణీ కాకపోతే తమదృష్టికి తేవాలన్నారు.

సంస్కృత భాషా కోర్సు ప్రారంభం

విశాలాంధ్ర–అనంతపురం : న్యూఢిల్లీలోని సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న అనధికారిక సంస్కృత బోధనా కేంద్రంలో ఒక సంవత్సరం సంస్కృత భాషా సర్టిఫికేట్ కోర్సును ప్రారంభించనున్నట్లు ఏపీ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఎస్ ఏ కోరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 15 ఏళ్లు పైబడిన సంస్కృతం ఆసక్తి వారికి వివిధ మాధ్యమాల ద్వారా సరళమైన సంస్కృత సంభాషణ, సంస్కృత పఠనం, సంస్కృత రచన, సంస్కృత వర్ణమాల బోధన, సంస్కృత ఉచ్చారణ, పద్య పఠనం, స్తోత్ర పఠనం, సంస్కృత పాటలు పాడటం, సంస్కృత కథలు, క్రీడలు మొదలైన వాటిని బోధిస్తారన్నారు.

జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ రిజిస్ట్రేషన్ స్టాంపుల మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం సాయి అరామంలో కూటమి నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి మంత్రి సత్య ప్రసాద్ హాజరయ్యారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. జిల్లా మంత్రులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ జౌళి సంక్షేమ శాఖ సవితమ్మ ఎమ్మెల్యేలు పల్లె సింధూరరెడ్డి, కందికుంట వెంకట ప్రసాద్, ఎమ్మెస్ రాజు, ఎంపీ పార్థసారథి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని జిల్లా అంతా కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. హంద్రీనీవా కాలువ పనులు పూర్తిచేసి జిల్లాలోని అన్ని చెరువులకు నీరందించాలని జిల్లాలోని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మంత్రి మాట్లాడుతూ మా దృష్టికి తెచ్చిన సమస్యలపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అభివృద్ధిపై జరిగిన సమీక్షలో జిల్లాను పారిశ్రామిక హబ్‌గా మారుస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మంత్రులు సవితమ్మ సత్యప్రకాష్ యాదవ్‌తో కలెక్టర్ టీఎస్ చేతన్ జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఎంపీ పార్థసారథి ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గంలో తాగునీరు హంద్రీ నీవా పనులు పూర్తి చేయాలని అలాగే నియోజకవర్గ మొత్తాన్ని కరువు మండలాలుగా ప్రకటించే తగు సహాయం అందించాలని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అధికంగా పంట నష్టం జరిగిందని వాటిని గుర్తించి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో పలు మండలాలలో రహదారులు త్రాగుసాగునీరు సమస్యల పరిష్కరించాలని కోరారు.

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్ర రెవెన్యూ లోటును భర్తీ చేస్తామని, ఉమ్మడి అనంతపురం జిల్లాను ఇండస్ట్రీల్ హబ్బుగా మారుస్తామని మంత్రులు సత్యప్రసాద్, సవిత తెలిపారు. జిల్లాలో అత్యధికంగా ఫ్రీ హెూల్డ్ అమలులో 50 శాతంపైగా అక్రమాలు జరిగాయి. రాష్ట్రంలో రెవెన్యూ లోటు భర్తీ చేయడం కోసం కేంద్రం నుంచి రూ. 20 వేల కోట్లు రావాల్సిఉంది, నిధులు విడదలవ్వగానే రెవిన్యూలోటు భర్తీ చేస్తామని తెలిపారు

బత్తలపల్లి మండలాన్ని కరవు మండలాల జాబితాలో చేర్చాలి

ఇన్‌ఛార్జి మంత్రి సత్యప్రసాద్‌కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలాన్ని కరువు మండలంగా జాబితాలో చేర్చాలని ఇన్‌చార్జి మంత్రి సత్య ప్రసాదుకు పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. సోమవారం పుట్టపర్తిలోని సాయి ఆరామ్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఎన్డీఏ ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో శ్రీరామ్, సునీత పాల్గొన్నారు. ముందుగా మంత్రి అనగాని సత్యప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులుగా నియమింపబడిన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజును శాలువాతో సత్కరించారు. అనంతరం సొంత వ్యవసాయ క్షేత్రంలో పండిన సీతాఫలం పండ్లను అందజేశారు. ఇతర ఎమ్మెల్యేలు, ఎంపీ, జనసేన, బీజేపీ నాయకులకు సీతాఫలం పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలోని సమస్యల్ని ఇన్‌ఛార్జి మంత్రి సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలోని మూడు మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చారని.. కానీ నియోజకవర్గంలో మొత్తం అన్ని మండలాల్లోనూ తీవ్ర కరవు పరిస్థితులు ఉన్నాయి అని ముఖ్యంగా ఈ ఖరీఫ్ లో జులై, సెప్టెంబర్ మాసాల్లో తీవ్ర వర్షాభావం ఉంది అని,దీని వలన వేరుసెనగ, కంది ఇతర పంటలన్నీ ఎండిపోవడం జరిగిందన్నారు. ఊడలు దిగే సమయంలో వర్షం రాకపోవడంతో రైతులు వేసిన పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందన్నారు. కావున నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలాన్ని కూడా కరవు మండలాల జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గత నెల 21వ తేదీ అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాల వలన రైతులు, చేనేతలు ,సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టం నష్టపోయారని వారికి పరిహారాన్ని అందించాలని వారు తెలిపారు. అలాగే ధర్మవరం రూరల్ మండలంలో హౌసింగ్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన తుంపర్తి రైతులకు ప్రస్తుత ధరల ప్రకారం పరిహారం చెల్లించి న్యాయం చేయాలని తెలిపారు. తదుపరి నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలంలోని జిల్లేడు బండ రిజర్వాయర్ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రస్తుత ధరల ప్రకారం పరిహారం చెల్లించి ప్రాజెక్ట్ నిర్మాణ పనులు ప్రారంభించాలని తెలిపారు. నేతన్నల కోసం ప్రత్యేక చేనేత కష్టాలు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఇంచార్జ్ మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ తమ అంశాలను పరిశీలించి పరిహారం వచ్చేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు.

వరద బాధితులకు బెడ్ షీట్లు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల విజయవాడలో వచ్చిన వరదకు నష్టపోయిన బాధితులకు ధర్మవరం పట్టణంలోని సాయి నగర్‌లో గల స్పందన హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ టి.ఎం బషీర్, డాక్టర్ వై.సోనియాలు మొదటిసారి మానవత్వం చాటుకున్నారు. రెండవసారి సోమవారం ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ జయబాబు ఆధ్వర్యంలో విజయవాడలోని రామలింగేశ్వర నగర్‌కట్ట ప్రాంతంలో 1100 కుటుంబాలకు బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడింటన్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర- ధర్మవరం: ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరం జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్ బాడ్మింటన్ అండర్ 14 అండర్ 17 అండర్ 19 విభాగాలలో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి జరిగే పోటీలలో పాల్గొనడానికి క్రీడాకారులు ఎన్నికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర తెలిపారు. బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య, రమేష్ బాబు మాట్లా డుతూ అండర్ 14 విభాగంలో మనోజ్, అశోక్ 6,7తేదీలలో అన్నమయ్య జిల్లా అంగల్లులో ఆడుతారని, అండర్ 17 విభాగంలో సాయి ప్రసాద్ 9,10 తేదీలలో రాజమండ్రి ఆడుతారని,అండర్ 19 విభాగంలో చిరంజీవి, నిఖిల్ 9,10 తేదీలలో ఏలూరు జిల్లా పెద్ద వేగిలో ఆడుతారని తెలిపారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-కదిరి : కదిరి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కోరారు. పుట్టపర్తిలో జిల్లా ఎన్ డి ఏ సమన్వయ కమిటీ సమావేశానికి విచ్చేసిన మంత్రితో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో కదిరి నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతామని, ఈ ప్రాంతంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని, నియోజకవర్గంలో సమస్యలు మెండుగా ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకవచ్చినట్లు తెలిపారు. ఐదేళ్లలో నియోజకవర్గంలో తాగు, సాగు, రోడ్లతో పాటు అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసిందని తెలిపారు సమస్యల పరిష్కారం చూడాల్సిన బాధ్యత తనపై ఎంతైనా ఉందని తెలుపగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం సమాచార హక్కు చట్టం పై ఓడిసి, అమడగూరు మండలాల సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఏడిఏ సత్యనారాయణ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలు అడిగినప్పుడు నిర్ణయిత కాలంలో సమాచారం అందజేయాలని, సంక్షేమ పథకాల వివరాలు కార్యాలయంలోని బోర్డులపై బహిర్గతం చేయాలని సిబ్బందికి సూచించారు. ఇంచార్జీ ఏఓ వెంకటరమణచారి, ఏఈఓ వెంకటేష్, రైతు సేవా సిబ్బంది లలిత, సరస్వతి, సుధాకర్, పవన్ పాల్గొన్నారు.

క్షణికావేశంలో వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలో హేమావతి గ్రామానికి చెందిన ప్రేమ కుమార్ భార్య చైత్ర(25) క్షణికావేశంలో తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు మృతురాలి తండ్రి పిసి నాగరాజు తెలిపిన వివరాలు.. ఉమ్మడి కుటుంబం నుండి వేరే కాపురాన్ని పెట్టాలని మృతురాలు తన భర్త ప్రేమ్‌కుమార్‌పై ఒత్తిడి తెస్తే కొద్ది రోజులు ఆగాలని భర్త సముదాయించినా కూడా వినకుండా ఇంట్లో ఎవరు లేని సమయంలో క్షణికావేశంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ తెలిపారు.మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-గోరంట్ల: సత్యసాయి జిల్లా పర్యటనకు మొట్ట మొదటి సారిగా విచ్చేసిన ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గ ఈడీగ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు, ఈ కార్య క్రమంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, ఐ టిడిపి కార్యదర్శి రొద్దం పవన్,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు హరీష్,ఐ టీడీపీ శ్రీ శైలం శ్రీనివాసులు, గోపి, టిడిపి ఈడిగ సాధికారిక డైరెక్టర్ వానవోలు మహేష్, శేషాపురంసీన, కంచిసముద్రం హరి, వానవోలు చిన్న నాగప్ప,శేషపురం అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యప్రసాద్‌కు గీత కార్మికులు సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: సత్యసాయి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు సోమవారం పెనుకొండలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖ మంత్రి సవితమ్మ స్వగృహంలో పెనుకొండ నియోజకవర్గ ఈడిగ కులస్తులు సాంప్రదాయపద్ధంగా వారు వాడే వస్తువులతో మంత్రి సత్యప్రసాదును, మంత్రి సవితమ్మను ఘనంగా సన్మానించారు. కల్లు కుండలను చేతబట్టి సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు, స్పందించిన మంత్రి మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఈడిగ సంఘం నాయకులు గోపీనాథ్, ఈసీ హరీష్, పవన్ కుమార్, గిరిధర్ గౌడ్,అంజనప్ప, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: గత సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆ నలుగురే అన్న విశాలాంధ్ర కథనానికి, స్పందించిన అధికారులు సోమవారం జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులు, తహసిల్దార్ కార్యాలయము, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో విరివిగా పాల్గొన్నారు. దీంతో ప్రజలు సమస్యలను తెలియజేస్తున్నారు.

ఉత్తమ వోకేషనల్ ట్రైనర్‌గా నాగరత్నమ్మ

విశాలాంధ్ర - అగళి : స్థానిక ఆదర్శ పాఠశాలలో ఒకేషనల్ ట్రైనర్ బ్యూటీ అండ్ వెల్నెస్ పనిచేస్తున్న ఆర్ నాగరత్నమ్మ కు బెస్ట్ వోకేషనల్ ట్రైనర్ గా గుర్తించారు. ఒకేషనల్ కోఆర్డినేటర్ నాగచైతన్య, ప్రిన్సిపాల్ జాఫర్ ఆదర్శ పాఠశాల సిబ్బంది చేతుల మీదుగా సోమవారం అవార్డు ప్రధానం చేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జాఫర్ మాట్లాడుతూ ఉత్తమ అవార్డు రావడం పట్ల నాగరత్నమ్మకు అభినందించారు.

ఇళ్ల స్థలాల కోసం కదిరిలో కదంతొక్కిన కామ్రేడ్స్...

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని పేద బడుగు బలహీన వర్గాలకు నివేశ స్థలాలు మంజూరు చేసి పట్టాలు మంజూరు చెయ్యాలంటూ కదిరిలో కామ్రేడ్స్ కదం తొక్కారు. సోమవారం సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్, ఏఐటీయూసీ నాయకులు మధు నాయక్ ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు చేతపట్టి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కదిరి మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 83-1,4లో దాదాపు రెండు వందల మంది పేదలు గత 8నెలల క్రితం గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దార్ అనేక మార్లు నిరసనలు చేపట్టి వినతులు ఇచ్చినప్పటికీ స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో రెవిన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ దారులకు, భూకబ్జా, మాఫియాకు రెవిన్యూ అధికారులు కొమ్ము కాస్తూ వారిచ్చే లంచాలకు కక్కుర్తి పడుతూ ఉండేవారన్నారు. కదిరి పట్టణంలోని పేద, బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతర పోరాటాలు చేస్తూ సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఇప్పటికే రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారని గుర్తు చేశారు.పేదల ప్రక్షాళన భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతూ ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇకనైనా పేదలను గుర్తించి నివేశ స్థలాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు హరినాథరెడ్డి, రైతు కార్మిక సంఘ నాయకులు గుడాల గొంది రమణ, మహిళా సంఘ నాయకురాలు కళావతి, శోభారాణి, లక్ష్మీదేవి, కవిత, అరుణ, జ్యోతిబాయ్, అలివేలు భాయ్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం అమలు చేయాలి

విశాలాంధ్ర-లేపాక్షి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు అందజేసి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం పెట్టుబడి సాయం అమలు చేయలేదని, వెంటనే పెట్టుబడి సాయం రైతులకు అందజేయాలని సిపిఐ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం లేపాక్షి పంచాయితీ కార్యదర్శి రమేష్ వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజనల్లో కరువు పరిస్థితి నెలకొందని దీంతో రైతులు చాలా నష్టపాయారని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు అందించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి. రైతు సంఘం నాయకులు లక్ష్మినారాయణ, జయచంద్రారెడ్డి, వెంకటేశులు, శ్రీరామప్ప, గంగాధర్ పాల్గొన్నారు..

రూ.20 వేల పెట్టుబడి సాయం అందజేయాలి

విశాలాంధ్ర-తనకల్లు: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపుమేరకు బాలసముద్రం గ్రామం గ్రామ సచివాలయం వద్ద ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి రైతుకు 20వేల రూపాయల పెట్టుబడి సాయం అందివ్వాలని పంచాయతీ సెక్రెటరీకి వినతిపత్రం ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి వరుస కరువులు అతివృష్టి ఒకవైపు అనావృష్టి ఒకవైపు వ్యవసాయం వైపు రైతు చూడాలంటే భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయి 20 సంవత్సరాల నుండి ఇప్పటివరకు వేరుశనగ పంట ఒక జూదంలా తయారయింది తప్ప రైతుకు ఏమని మాత్రం లాభసాటి లేదన్నారు. రైతుకు ఖచ్చితమైన గిట్టుబాటు ధర ఇన్పుట్ సబ్సిడీ రుణమాఫీ రైతుకు 100% సబ్సిడీతో ఎరువులు విత్తనాలు పంపిణీ చేయాలి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇక్బాల్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌడప్ప యాదవ్, నాయకులు వేమన్న, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి..

విశాలాంధ్ర-తనకల్లు: ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాలలో తనకల్లు మండలం కూడా కరువు మండలం గా ప్రకటించాలని సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. అన్ని విధాల వెనకబడ్డ తనకల్లు మండలం ను కరువ మండలం గా ప్రకటించకపోవడం చాలా దురదృష్టకరమని సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితుల వలన పంట దిగుబడి అంతంత మాత్రం కాగా దిగుబడి వచ్చే సమయంలో తుఫాను ప్రభావం వల్ల రైతులు పూర్తిగా నష్టపోయారని రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు హామీ ఇచ్చిన పెట్టుబడి సాయాన్ని వెంటనే అందించాలన్నారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తాహసిల్దార్ శోభా సువర్ణమ్మకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కన్వీనర్ రెడ్డప్ప, సిపిఐ నాయకులు రవి, రవీంద్ర నాయక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం రూ20 వేలు అమలు చేయాలి

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు పెట్టుబడి సాయం కింద రూ 20 వేలు అందజేస్తామని రైతాంగాన్ని ఆదుకుంటామని ప్రకటనలు చేశారు. ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఆ ఊసే లేదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి, మండల రైతు సంఘం నాయకుడు లక్ష్మీనారాయణ, సోమవారం సచివాలయంలోని వ్యవసాయ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. ఖరీఫ్ సీజన్లో కరువు పరిస్థితి నెలకొందని, దీంతో రైతుల తీవ్రంగా నష్టపోయారు దాదాపు లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేయలేకపోయారు, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసింది రబీ సీజన్ ప్రారంభమైంది రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ రైతులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని తెలియజేశారు. సిపిఐ మండల నాయకుడు జయచంద్రారెడ్డి, ఎన్.వెంకటేశులు, శ్రీరామప్ప, గంగాధర్‌పాల్గొన్నారు.

పాసుపుస్తకాలు మంజూరు చేయండి

విశాలాంధ్ర-సోమందేపల్లి : మండల పరిధిలోని అనేక గ్రామాలలో రైతులు సంవత్సరాల తరబడి పంటలు సాగు చేసుకుంటున్నారని ఆ భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం సంబంధిత గ్రామ రైతులతో కలిసి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగోడు, కూకటమానుపల్లి, చిన్న బాబయ్య పల్లి తదితర గ్రామాలలోని రైతులు సుమారు 40 ఏళ్లు తొంగోడు పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 28 లో పంటలు సాగు చేసుకుని అనుభవంలో ఉన్నారని వారికి ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం తాసిల్దార్ రెడ్డి శేఖర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భూ పోరాట సాధనా కమిటీ అధ్యక్షు రాలు రత్నమ్మ, ఉపాధ్యక్షులు బాబయ్య, ప్రధాన కార్యదర్శి ఓబుల్ రెడ్డి ,రైతులు చంద్ర ,సురేష్ ఆంజనేయులు, అశ్వత్తప్ప,గంగ రత్నమ్మ, రంగమ్మ పాల్గొన్నారు.

విద్యా ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిద్దాం

విశాలాంధ్ర-కదిరి: విద్యా ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిద్దామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యక్షులు శేషం మహేంద్ర పేర్కొన్నారు. పట్టణంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని వఅమలు చేయాలని ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని,విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాతబడిన ప్రభుత్వ హాస్టలకు నూతన భవనాలు నిర్మించాలని,పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చెయ్యాలని కోరారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ వాటిని అమలు పరచడంలో జిల్లాలోని విద్యాశాఖ అధికారులు వైఫల్యం చెందారని, కూటమి ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని కార్పొరేట్ విద్యాసంస్థలలో పటిష్టంగా అమలుచెయ్యాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ విద్యను కాషాయీకరణ చేసే విదంగా ప్రయత్నం జరుగుతోందని, జీవో నెంబర్ 77 రద్దు చెయ్యాలని కోరారు.

నృత్య కళాకారుని చంద్రబాను చతుర్వేదికి ఘన సన్మానం

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణానికి చెందిన నృత్య కళాకారుని చంద్రబాబు చతుర్వేదిని హిందూపురం కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు పి.శివకుమార్ అధ్యక్షతన కమిటీ సభ్యులు ఆమెను సోమవారం ఘనంగా సన్మానించారు. కూచిపూడి భరతనాట్యం నృత్యంలో ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన చతుర్వేదినీ గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విజిలెన్స్ మాని టరింగ్ ఆర్‌సిసిఐ చైర్మన్ చెరుకూరు గంగయ్య, కళాకారుల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు బి. అంజప్ప ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ప్రసంగించారు. అతి చిన్న వయసులోనే చతుర్వేది ఇంతటి ప్రతిభ కనబరిచి జిల్లా రాష్ట్ర దేశవ్యాప్తంగా నృత్య ప్రదేశాలు నిర్వహించి ప్రత్యేక గుర్తింపుతో పాటు ఎన్నో అవార్డులు తీసుకోవడం, హిందూపురం కు గర్వకారణమని పేర్కొన్నారు. ఐదో తరగతి చదువుతున్నప్పటి నుంచి నృత్యంపైన ఆసక్తితో చదువుతో పాటు నృత్యాన్ని ప్రాక్టీస్ చేసుకుంటూ ఎన్నో ప్రదర్శనలు ఇవ్వడం, కళాకారుల ఐక్య వేదిక ఎన్నో వేదికలను ఏర్పాటు చేసి ఆమెకు ప్రోత్సహించి ఇవ్వడం జరిగిందన్నారు. ఆ తర్వాత అభిజ్ఞ నృత్యాలయ ఇన్స్టిట్యూట్ను ను ఏర్పాటు చేసుకొని, ఎంతోమంది చిన్నారులకు కూచిపూడి భరతనాట్యం నేర్పిస్తూ, గురువుగా ఎన్నో అవార్డులు పొందడం జరిగిందని, ఇటీవల అభిజ్ఞా నృత్యాలయం ఆధ్వర్యంలో కర్ణాటక అచీవ్మెంట్ బుక్ ఆఫ్ రికార్డ్ ఉడిపి శ్రీకృష్ణ దేవస్థానము నందు నిరవధికంగా 14 గంటలసేపు 100 మంది విద్యార్థులతో శ్రీకృష్ణునికి నృత్య నీరాజనం చేసి, కర్ణాటక బుక్ ఆఫ్ రికార్డ్ ను నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ,కర్ణాటక ,తమిళనాడు ప్రాంతాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-ధర్మవరం: పాడి పరిశ్రమను ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు విశేష కృషి చేస్తుందని ఎంపీడీవో సాయి మనోహర్, మాజీ జడ్పీ చైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి, ఏపీవో అనిల్ కుమార్‌రెడ్డి, పశువైద్యాయశాఖ అధికారి శేఖర్ తెలిపారు. సోమవారం చిగిచెర్లలో మినీ గోకులానికి భూమి పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో లబ్ధిదారుడు నారాయణస్వామికి ప్రభుత్వం 1.85 లక్షలతో, ఉపాధి హామీ నిధులతో మంజూరు చేసిన మినీ గోకులం అని తెలిపారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమములో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, పశుసంవర్ధక సహాయకులు, సచివాలయం కార్యదర్శి రెడ్డమ్మ టీడీపీ నాయకులు పార్థరెడ్డి, అజయ్ రెడ్డి, రాఘవరెడ్డి, శేఖర్ రెడ్డి, చంద్రాయుడు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయం వెనుక భాగాన ఉన్న ట్రాన్సుఫార్మర్ దిమ్మి బీటలు ఉండడంతో పూర్తిగా ఒరిగిపోయింది. అసలే వానాకాలం, ఎప్పుడు కింద పడుతుందో? ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో? అని ఆ వార్డు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించుకున్న చలనం శూన్యం. ట్రాన్స్‌ఫార్మర్ కిందపడితే పెను ప్రమాదం చోటు చేసుకుంటుందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు దిమ్మెను మరమ్మత్తు చేయడమో..?, లేదా నూతన దిమ్మెను నిర్మాణం చేయడమో చేయాలని ఆ వార్డు ప్రజలు కోరుతున్నారు.

పోతుకుంట చెరువుకు పూజలు

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల కురిసిన వర్షాలకు ధర్మవరం చెరువుతో పాటు పోతుకుంట చెరువు కూడా పూర్తిగా నిండి మరువ పారుతున్నది. పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా అక్కడికి చేరుకొని పూజలు నిర్వహించుకుంటూ, ఉల్లాసమైన సమయాన్ని గడుపుతున్నారు. ఇందులో భాగంగా పోతుకుంట చెరువు వద్దకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకం మధుసూదన్‌రెడ్డి. ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇనచార్జి పరిటాల శ్రీరామ్ చేరుకొని చెరువుకు ప్రత్యేక పూజలను నిర్వహించడంతో పాటు జల హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకం, పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అత్యధిక వర్షాలు కురవడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఇందులో భాగంగానే ధర్మారం పట్టణంలో కూడా చెరువులు పూర్తిగా నిండి రైతులు పంట వేసుకోవడానికి అవకాశం వచ్చిందని తెలిపారు. గతంలో చెరువులు నిండిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఒక చుక్క నీరు కూడా ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం రైతుల సమస్యలను తీరుస్తుందని తెలిపారు. టిడిపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు ఆలయాలలో చోరీ

బంగారు, 80 వేల నగదు చోరీ

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని గొట్లురు గ్రామంలో గల రెండు దేవాలయాల్లో ఆదివారం రాత్రి గోట్లురు గ్రామం నుండి మల్కాపురం వెళ్లే దారిలో గల మహంకాళి అమ్మవారి దేవాలయం, పెద్దమ్మ తల్లి దేవాల యాల్లో దొంగలు చొరబడి బంగారం నగదు అపహరించారు. స్థానికులు ఆలయ అర్చకులు సమాచారం మేరకు రూరల్ ఎస్సై శ్రీనివాసులు అక్కడికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సుమారు 10 గ్రాముల బంగారం, హుండీలోని సుమారు 80 వేల వరకు ఉండవచ్చునని పోలీసులు తెలుపుతున్నారు. ఎస్సై కేసు దర్యాప్తు చేపట్టారు.

డిప్యూటీ తహశీల్దార్‌గా కళ్యాణ్ చక్రవర్తి

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ తహశీల్దార్ కార్యాలయంలో గత నాలుగు నెలలుగా రెగ్యులర్ తహశీల్దార్ లేక డిప్యూటీ తహశీల్దార్ లేకపోవడంతో మండలంలోని రైతులు విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు పెనుగొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి డిప్యూటీ తహశీల్దార్‌గా పి. కళ్యాణ్ చక్రవర్తి నియమితులయ్యారు. రైతు కు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు వన్.బి, తదితర ప్రజల అవసరాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 05, నవంబర్ 2024

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : నియోజవర్గంలో చెన్నేకొత్తపల్లి, ఆత్మకూరు రెండు మండలాల్ని కరవు మండలాల జాబితాలో చేర్చడంతో పాటు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే నిర్మాణం చేపట్టాలని శ్రీసత్యసాయి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన ఏన్డీఏ సమన్వయ కమిటీ సమావేశం, జిల్లా సమీక్షా సమావేశాల్లో పాల్గొన్నారు. ముందుగా మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడి బోర్డు సభ్యులుగా నియమిం పబడిన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుని శాలువాతో సత్కరించారు.అనంతరం సొంత వ్యవసాయ క్షేత్రంలో పండిన సీతాఫలం పండ్లను ఎమ్మెల్యేలు,ఎంపీ, జనసేన, బీజేపీ నాయకులకు అందజేశారు. అనంతరం రాప్తాడు నియోజక వర్గంలో ఉన్న సమస్యలపై ఇన్ ఛార్జి మంత్రి అనగానికి వినతి పత్రం అందజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని చెన్నేకొత్తపల్లి మండలాన్ని,అనంతపురం జిల్లా పరిధిలోని ఆత్మకూరు మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చాలన్నారు. చెన్నేకొత్తపల్లి, నాగసముద్రం, పులేటిపల్లి గ్రామాల మధ్యలో రైతులకు చెందిన, సాగు చేయని 4 వేల ఎకరాల బీడు భూములున్నాయని.. అందులో సోలార్ హబ్ లేక హార్టికల్చర్ హబ్ ను ఏర్పాటు చేయాలన్నారు. కనగానపల్లి మండల పరిధిలోని జాతీయ రహదారి ప్రక్కన, దాదులూరు సమీపంలో సుమారు వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని అక్కడ పరిశ్రమలు నెలకొల్పితే ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కనగానపల్లి మండలంలో సోలార్ లేక గాలి మరల పరిశ్రమలు నెలకొల్పే అవకాశం ఉందని ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్ట్‌కు కాలువ త్రవ్వకం కోసం భూములిచ్చిన రైతులకు నేటి ధరల ప్రకారం పరిహారం మంజూరు చేయాలన్నారు.రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి గొళ్లపల్లి రిజర్వాయర్ నుంచి ఒక ప్రత్యేక స్కీం తీసుకురావాలన్నారు. అలాగే రామగిరి బంగారు గనులను తెరిపించాలన్నారు. వాణిజ్య పంటలపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ల సౌకర్యం కల్పిస్తూ, పంటల ఎగుమతికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. జగనన్న భూ సర్వే లో ఏకపక్షంగా సర్వే చేయడం, విస్తీర్ణం తగ్గడం, హద్దులు మార్చడం, భూ హక్కు పత్రాల్లో లాంటి పొరపాట్లను సరిచేయాలన్నారు. సర్వే జరిగిన గ్రామాల్లో ఆన్లైన్ లో మార్పులు చేర్పులకు అవకాశం కల్పించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను, ప్రజలను ఆదుకోవాలని... కనగానపల్లి, బండమీదపల్లి చెరువులను మరమ్మత్తు చేయాలన్నారు. హౌసింగ్ నిర్మాణంలో జరిగిన అవినీతి పై విచారణ సరిగా జరగడం లేదని...సత్వరమే విచారణ వేగవంతం చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గత వైకాపా పాలకుల బెదిరింపులకు జాకీ పరిశ్రమ వెళ్లిపోయిందని.. అక్కడ ఇతర పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. రాప్తాడు మండలంలో ప్రవహించే పండమేరు వాగుపై వరిమడుగు, గాండ్లపర్తి, పుల్లలరేవు గ్రామాల సమీపంలో చెక్ డ్యామ్ లు, రాప్తాడు నుంచి ప్రసన్నాయపల్లి వైపు వెళ్ళు రహదారిపై బ్రిడ్జి నిర్మించాలని కోరారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో ప్రవహిస్తున్న నడిమివంక ఇరువైపులా కలిపి 2.5 కిలోమీటర్లు రక్షణ గోడ ను నిర్మించాలన్నారు. దీనిపై మంత్రి సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పలు అంశాలను ప్రస్తావించారు. 2019లో మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో ఈ.ఏ.పి నిధులతో 36 రోడ్డు పనులకు సుమారు రూ.40కోట్ల నిధులు ఇచ్చారని.. అయితే ప్రకాష్ రెడ్డి అతని సోదరులు కమీషన్ల కోసం.. పనులు ప్రారంభించిన సబ్ కాంట్రాక్టర్ ను బెదిరించడంతో పనులు చేయకుండా వెళ్లిపోయారని, వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడిగారు. పేరూరు ప్రాజెక్ట్ గేట్స్ రిపేర్ కి 1.20కోట్లు మంజూరయ్యాయని.. వెంటనే టెండర్లు పిలవాలన్నారు. మరోవైపు విద్యుత్ శాఖకు సంబంధించిన రివ్యూ జరిగిన సమయంలో నియోజకవర్గంలో రైతులు పడుతున్న ఇబ్బందుల్ని ప్రస్తావించారు.

పిటీషనర్లకు చట్టపరిధిలో న్యాయం చేయండి

విశాలాంధ్ర - అనంతపురం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషనర్లకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. జిల్లా ఎస్పీతో పాటు మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సభ్యత్వం చేసుకోండి

విశాలాంధ్ర-ఆత్మకూరు : మండలంలో టీడీపీకి చెందిన ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకోవాలని మండల కన్వీనర్ శ్రీనివాసులు సూచించారు. సోమవారం ఆత్మకూరు టీడీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్త నిర్దేశించి నాయకుల ప్రసంగిస్తూ ప్రతి కార్యకర్త టిడిపి సభ్యత్వం కలిగి ఉండాలని వీలైనంత ఎక్కువ మంది చేత సభ్యత్వం తీసుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, క్లస్టర్ ఇంచార్జె లు వెంకటనారాయణ, కృష్ణమోహన్ చౌదరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలం సిద్ధన్న గారి పల్లి గ్రామంలో సోమవారం పశువులలో ఉచిత పశు గర్భకోశ చికిత్సా శిబిరం మండల పశువైద్యాధికారి రామేశ్వరరావు, జిల్లా పశుగణాభివృద్ధి వారి సహకారంతో నిర్వహించారు. కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ పశువులను పరీక్షించి పశువులలో చూడి నిర్ధారణ, తిరిగి ఎదకు వస్తూ కట్టకుండా నిలిచిపోయినవి, పూర్తిగా ఎదకు రానివి లాంటి సుమారు 36 పశువులకు గర్భకోశవ్యాధుల నిపుణుడు అయిన డాక్టర్ టీ.వి. సుధాకర్ గర్భకోశ పరీక్షలు నిర్వహించారు,నట్టల నివారణ మందులు 50 వాటికి తాపారు , సాధారణ కేసులు 18 చూసి వాటికి తగు వైద్యం మరియు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డాక్టర్ టీ వి సుధాకర్ , మండల వైద్యాధికారి డాక్టర్ రామేశ్వరరావు , ముదిగుబ్బ మండల ఎ. హెచ్. ఏ ఎస్ , జీ.ఎం.స్ , పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బుక్కపట్నం విద్యార్థులు

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు స్విమ్మింగ్‌లో,బాల్ బాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. అక్టోబర్ 30 వ తేదీన ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన ఎస్ జి ఎఫ్. స్విమ్మింగ్ పోటీలలో అండర్ 19 కు పదవ తరగతి విద్యార్థులు గోవర్ధన్, మంజునాథ్,, అండర్ 17 కు ధనంజయ పదవ తరగతి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలు నవంబర్ 5 తేదీ నుండి 7 వరకు నరసరావుపేటలో జరుగుతాయని పీడీ తెలిపారు. అండర్ 14బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు వెంకట సాయి ఎనిమిదో తరగతి విద్యార్థి ఎంపికయాడని ఈ పోటీలు అన్నమయ్య జిల్లా మొలకలచెరువులో జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు జగదీశ్, పిడి నాగరాజు, సత్యసాయి జిల్లా ఏపీపీఆర్ అధ్యక్షులు వరప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మంత్రిని కలిసిన ఎంపీపీ ఆదినారాయణ యాదవ్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: సోమవారం సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్యశాఖ,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ లను ముదిగుబ్బ మండల అధ్యక్షులు ఆదినారాయణ యాదవ్ మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

మంత్రికి ఘన సన్మానం

విశాలాంధ్ర - అగళి : హిందూపురం కొడికొండ చెక్ పోస్ట్ శ్రీ సత్య సాయి జిల్లా ఇన్చార్జ్ రాష్ట్ర రెవిన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ కి జడ్పీటీసీ ఉమేష్ పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మడకశిరను రెవిన్యూ డివిజన్ గా మార్చాలని మంత్రికి విన్నవించినట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో మంత్రి సవితమ్మ మడకశిర ఎమ్మెల్యే టీటీడి బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఉన్నారు.

దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి విరాళాలు

విశాలాంధ్ర-లేపాక్షి : లేపాక్షి పంచాయితీ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణంకు దాతలు విరాళాలు అందజేసారు. కోడిపల్లి సర్పంచ్ రూ.20 వేలు, మాజీ సర్పంచ్ జయక్రిష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రమేష్రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, శంకర్రెడ్డి ఒక్కోక్కరు రూ.10 వేలు చొప్పున రూ.40 వేలు, మాజీ సర్పంచ్ నాగరాజు, ఎంపిటిసి సభ్యులు గంగాధర్, లక్ష్మీనారాయణరెడ్డి ఒక్కొక్కరు రూ. 5 వేలు చొప్పున మొత్తం రూ 15 వేలు. విబుతిపల్లికి చెందిన మురళిశంకర రూ.2 వేలు. హరి వెయ్యి రూపాయలు చొప్పున విరాళాలను కమిటి సభ్యులకు అందజేసారు.

నూతన ఎస్సైగా నరేంద్ర కుమార్

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: బ్రహ్మసముద్రం మండల నూతన ఎస్సైగా నరేంద్ర కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా పనిచేస్తానన్నారు. ప్రజాసంక్షేమమే విధిగా పనిచేస్తానని పార్టీలకు అతీతంగా ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న హామీ ఇచ్చారు.

దొంగను పోలీసులకు అప్పగించిన ప్రజలు

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం వారపు సంత రద్దీ కావడంతో ద్విచక్ర వాహనాన్నిదొంగలించేందుకు ప్రయత్నించిన ఒడిసి మండలం వీరప్ప పల్లికి చెందిన శ్రీనివాసులు ను ఆ ప్రాంత ప్రజలు పట్టుకొని పోలీసులకు సమాచారం అందించి,అప్పగించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువకుడిపై ఫోక్సో నమోదు

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థిని తో అసభ్యంగా ప్రవర్తిస్తూ సెల్ఫోన్లో ఫోటోలు తీసి వేధిస్తుండడంతో బాలిక తల్లి అశ్విని భాయ్ ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన ఎరుపుల విజయ్ అనే యువకుడి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ వివరించారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని గు టురు గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చిన ధర్మవరానికి చెందిన ఇంటర్ విద్యార్థిని అదృశ్యమైంది., విద్యార్థి సూర్యనారాయణ ఫిర్యాదు మేరకు కియా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ వివరించారు.

శుభ్రత పాటిద్ధాం.. వ్యాధులను నివారిద్ధాం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దేవగిరి గ్రామం లో సిజీనల్ వ్యాధులు అయిన డెంగీ ,మలేరియా, చికున్ గున్య, పైన సోమవారం వైద్యాధికారి మల్లేశ్వరి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. శుభ్రత పాటిద్దాం, వ్యాధులను నివారిద్దాం, నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు దోమలు కుట్టకుండా దోమతేరలు వాడాలని అలాగే వేపాకు పొగ సాయంత్రం పూట వేసుకోవాలని, నీటిని కాంచి చల్లార్చి తాగాలని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైట్జసర్ రుక్మిణి, ఆరోగ్య కార్యకర్తలు నాగేంద్ర ,గోవర్ధన్ ,సచివాలయం సిబ్బంది పృధ్వి ,అనిల్ ,ఆశ కార్యకర్తలు లక్ష్మి ,హైమావతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనంతపురం : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 383 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా సకాలంలో అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీల పరిష్కారంపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్పొరేషన్ నుండి హిందూపురంకు చెందిన మాస్కీర్ కు క్యాలిపర్ కృత్రిమ కాళ్లను, గుడివాండ్లపల్లికి చెందిన జయమ్మకు (ఎడమ), ముదిగుబ్బ మండలం ఈదలవా రిపల్లికి చెందిన శ్రీరాములుకు కృత్రిమ కాళ్లను జాయింట్ కలెక్టర్ అందజేశారు. 7 వేల రూపాయలు చొప్పున విలువ చేసే కృత్రిమ కాళ్లను జాయింట్ కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులు కూర్చున్న చోటుకే స్వయంగా వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, హార్టికల్చర్ డిడి నరసింహారావు,జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిసి వీర్రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి రసూల్, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ రంగంలో అవకాశాల నిధి

విశాలాంధ్ర - జెఎన్టియుఏ: నిర్మాణ రంగంలో విద్యార్థులకు ఉజ్వల భవిత, ఉపాధి కల్పన అవకాశాల మీదుగా నిలుస్తుందని క్లోడీ డయాస్, (మేనేజర్, శోభాలిమిటెడ్, బెంగళూరు) పేర్కొన్నారు. మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,సైన్స్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగము లో నిర్మాణంలో నాణ్యత నియంత్రణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో తాజా పద్ధతులు, ప్రమాణాలపై అధ్యాపకులు, విద్యార్థులను దృష్టి సారించాలని ఆయన అన్నారు. నాణ్యత నిర్వహణలో,నియంత్రణ, వినూత్న పద్ధతులు, మన్నిక, సామర్థ్యాన్ని పెంచే ఉత్తమ అభ్యాసాల ను తెలుసుకోవాలని, వేగంగా విస్తరిస్తున్న నిర్మాణ రంగంలో, ఒక ప్రాజెక్ట్ యొక్క భద్రత, మన్నిక, అధిక నాణ్యత ప్రమాణాలను నిర్వహించడం చాలా అవసరం అని అన్నారు. ప్రాజెక్టులు సకాలంలో,బడ్జెట్‌లో పూర్తయ్యేలా,అవసరమైన అన్ని భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చేయడంలో నిర్మాణంలో నాణ్యత నియంత్రణ కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సివిల్ విభాగాధిపతి డా. దీపాంకర్ రాయ్,కోఆర్డినేటర్ డా. సోను కుమార్ గుప్తా, డాక్టర్ ప్రియమ్ నాథ్ భౌమిక్, విద్యార్థులు పాల్గొన్నారు.

కంపచెట్లు తొలగించండి

విశాలాంధ్ర-పుట్లూరు: పుట్లూరు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆట స్థలంలో కంప చెట్లు మరియు పిచ్చి మొక్కలు నిండి ఉన్నందువల్ల గ్రామస్తులు బహిరంగ మలవిసర్జన మద్యపానం సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని కావున వాటిని తొలగించి పోలీసు,ఆర్మీ ఉద్యోగులకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు రన్నింగ్ ట్రాక్స్ , లాంగ్ జంప్ ట్రాక్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ పుట్లూరు మండలం ఎంపీడీవో అలివేలమ్మకి పుట్లూరు యువకులు రవి,సురేంద్రలు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఎంపీడీవో స్పందిస్తూ వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: అదనపు తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని మండల విద్యా శాఖ అధికారి రాజేశ్వరి దేవి కువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నందకిషోర్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రాత్రి 7:30 గంటల అయినప్పటికీ తరగతులు నిర్వహిస్తున్నారు అని విద్యార్థికి రెస్టు లేకుండా చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ విధంగా తరగతులు నిర్వహించడం వలన ఉదయం నుండి సాయంకాలం వరకు ఏకతాటిగా తరగతులు విద్యార్థులు చదువుకోవడం వలన మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. ఈ విధంగా ఇబ్బందిపడి గతంలో అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలో జిల్లాలో చోటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ విధంగా ప్రైవేట్ పాఠశాల వారు వారి పాఠశాల వారి లబ్ధి, మార్కులు ర్యాంకులు రావాలన్న తలంపుతో యాజమాన్యం, విద్యార్థులను ఈ విధంగా సమయం పాటించకుండా రాత్రి సమయాల్లో తరగతులు నిర్వహించడం వలన విద్యార్థులకు అనేక ఆరోగ్య సమస్యలు మానసిక సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఉంది అని తెలిపారు.అందువలన ఇలాంటి అదనపు తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాల వారిపై చర్యలు తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేని పక్షంలో ఆ పాఠశాల దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన కార్య క్రమం చేస్తామని హెచ్చరించారు. ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు నాగ సాయి, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు కనీస వేతనం ఇవ్వాలని వినతి

విశాలాంధ్ర-పెనుకొండ: గ్రామ రెవెన్యూ సహాయకులకు కనీస వేతనం 15,000 ఇవ్వాలని, చట్ట విరుద్ధమైన నైట్ డ్యూటీలు ఇసుక రైస్ మిల్ డ్యూటీలు రద్దు చేయాలని నామినీ లను విఆర్ఏలు గా గుర్తించాలి, పెనుకొండ మండల తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ హనుమంతుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నూతనంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని వీఆర్ఏ లందరూ వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు, గత వైసిపి ప్రభుత్వం హయంలో జీతాలు పెంచాలని కోరుతూ విజయవాడ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించినప్పుడు నాడు ప్రతిపక్షం నాయకునిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ధర్నాలో పాల్గొనడమే కాక మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే వీఆర్ఏలకు 15 వేల రూపాయలు జీతం పెంచుతామని ప్రకటించారు, ముఖ్యమంత్రి కి ఒకసారి రెవెన్యూ శాఖ మంత్రి అనగా నీ సత్యప్రసాద్ కి 6 ద పాలు సీసీఎల్ఏ కి మూడు సార్లు వినతిపత్రులు ఇవ్వడం జరిగింది, గత నాలుగు నెలలుగా ఏ సమస్య పరిష్కారం కాకపోగా నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి వీఆర్ఏలతో బలవంతంగా నైట్ వాచ్మెన్ డ్యూటీలు చేయిస్తున్నారని, మన రాష్ట్రంలో వీఆర్ఏలకు గత 8 ఏళ్లుగా జీతాలు పెరగలేదు కేవలం 10,500 రూపాయలతో కుటుంబాలు గడవక అవస్థలు పడుతున్నారని, కావున తెలంగాణ రాష్ట్రం మాదిరిగా పే స్కేల్ వర్తింపచేయాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలోవీఆర్ఏల సంఘం నాయకులు అంజనప్ప,చెన్నకేశవులు,గోవిందప్ప,సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడలందు సత్తా చాటిన యాటకల్లు విద్యార్థులు

విశాలాంధ్ర-శెట్టూరు: రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో శనివారం అనంతపురంలో న్యూ టౌన్ బాయ్స్ కళాశాల ప్రాంగణంలో అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన నిర్వహించిన అండర్ 14 వాలీబాల్ క్రీడ నందు శెట్టూరు మండలం యాటకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి తెలిపారు. సోమవారం క్రీడాకారులకు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందంతో కలిపి క్రీడాకారులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అండర్ 14 బాలుర విభాగంలో బోయ ఈశ్వర్ అండర్ 14 బాలికల విభాగంలో గొల్ల ఇందు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు. వీరు ఈనెల 9,10,11 తేదీలలో విజయనగరం జిల్లా భోగాపురం లో నిర్వహించే రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు అందు పాల్గొంటారని తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి మన యాటకల్లు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఉపాధ్యాయ బృందం, స్కూల్ కమిటీ చైర్మన్ సభ్యులు గ్రామ పెద్దలు క్రీడాకారులను ఆశీర్వదించారు.

కనపడని గాంధీ విగ్రహం

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని సంవత్సరాలు గడుస్తున్న కనిపించని గాంధీ విగ్రహం. నేటి సమాజంలో స్వాతంత్ర్యం తెచ్చింది ఎవరు అని ఎవరిని అడిగిన ముందుగా గుర్తొచ్చేది మహాత్మా గాంధీ. అలాంటి గాంధీ విగ్రహం శింగనమల నియోజవర్గంలో నార్పల పెద్ద మండలంగా గుర్తింపు ఉన్న గాంధీ విగ్రహం లేకపోవడం గమనార్హం. రోడ్డు వెడల్పు లో భాగంగా ముందస్తు భాగం రోడ్డు విస్తరణలో పోవడంతో మధ్యలో ఉన్న గాంధీ విగ్రహం పూర్తిగా తీసివేయడం జరిగింది. ఒకప్పుడు బస్టాండ్ లో కనిపించే గాంధీ విగ్రహం నిత్యం అటు నుంచి రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు గాంధీ విగ్రహాన్ని కేవలం గాంధీ జయంతి, వర్ధంతి రోజున మాత్రమే దండలు వేసి వెళ్లిపోవడమే కాదు. సంవత్సరాలు గడుస్తున్న గాంధీని కూడా పట్టించుకోవాలి కదా అని నేటితరం యువకులు అంటున్నారు. ఇప్పటికైనా గాంధీ అంటే నేటి తరానికి గుర్తుండిపోయేలా బస్టాండ్ సమీపంలో ఒక చౌరస్తాగా ఏర్పాటు చేసి, మహాత్మా గాంధీని స్మరించుకునేలా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మండుటెండలో బస్సుల కోసం నిరీక్షణ

విశాలాంధ్ర-నార్పల: ఓ వైపు ఎండలు, మరో వైపు కూర్చోడానికి స్థలం లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.ఇటు పాలకులు, అటు ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు.దీంతో ప్రయాణికులు మండుటెండలోనే బస్సుల కోసం నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది. బస్సు కోసం ఎదురు చూడడానికి అవసరమైన చోట బస్ షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు. షెల్టర్లు లేని బస్ స్టాప్ లో వృద్ధులు, చిన్నపిల్లలు ఎండవేడిమి తాళలేక రోడ్డు పక్కన ఉన్న దుకాణాలను ఆశ్రయిస్తున్నారు.నియోజకవర్గం లోని పెద్ద మండలంలో ఉన్న నార్పల బస్సు షెల్టర్ కూడా లేకపోవడం విడ్డూరంగా ఉంది.ఎక్కువ మంది నాయకులు చెప్పుకొనే నార్పల మండలంలో బస్టాండ్ గురించి పట్టించోనే నాథుడే లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వాలీబాల్‌లో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం టౌన్: వాలీబాల్ లో సత్తా చాటిన యాటకల్లు విద్యార్థులు, సోమవారం అభినందించిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పీఈటి ఫణి కుమార్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడల నందు సెట్టూరు మండలం యాటకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న అండర్ 14 బాలుర విభాగంలో బోయ ఈశ్వర్ ఎంపికయ్యాడని, బాలికల విభాగం లో గొల్ల ఇందు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. పిఈటి పని రాజు, ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి లు మాట్లాడుతూ ఈనెల 9 10 11వ తేదీలలో విజయనగరంలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ కనపరిచి యాటకల్లు పాఠశాల పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

డీలర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: ఉమ్మడి అనంతపురం జిల్లా ఎరువులు, పురుగుమందుల, విత్తన డీలర్ల, సంక్షేమ సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి, అనంతపురం గ్రామీణ కళ్యాణ్ దుర్గం రోడ్డులోని రజాక్ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు సురేష్ రెడ్డి, అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు, అనంతరం ఉదయం 10 గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగిసింది ,జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పోస్టులకు ఇద్దరు చొప్పున నామినేషన్లు వేశారు, రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు సురేష్ రెడ్డి, ఆధ్వర్యంలో ఎన్నికల ప్రశాంతంగా జరిగాయి, మొత్తం 1150 మంది ఓటర్లు ఉండగా 718 ఓట్లు పోలయ్యాయి, జిల్లా అధ్యక్షుడిగా శ్రీ వెంకటేష్ సమీపాప ప్రత్యర్థి పార్థసారధి పై 540 ఓట్లు ఆదిత్యంలో గెలిచారు, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ రెడ్డి, సిరుగుప్ప వెంకటేశ పై నాలుగు ఓట్లు తేడాతో, కోశాధికారి రమేష్, వెంకటేష్ బాబుపై 13 ఓట్లకు తేడాతో గెలుపొందారు, వీరితోపాటు ఉపాధ్యక్షుడిగా గంగాధర్, రవి ,కార్యదర్శులుగా అమర్నాథ్ రెడ్డి, ఎం, ఖాన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అనంతరం కొత్తగా ఎన్నికైన సభ్యులతో రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు, తర్వాత కొత్త కార్యవర్గం సభ్యులను ఘనంగా సత్కరించారు నూతన కార్యవర్గం 3 ఏళ్ల పాటు కొనసాగుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ నందా రెడ్డి ,తెలిపారు గత 40 ఏళ్లుగా డీలర్ల సంఘం ఉందని ఎన్నికల జరిగింది ఇప్పుడేనని పూర్వపు సంఘము జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, రాధాకృష్ణ ,పేర్కొన్నారు, సంఘం బలోపేతానికి కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు వెంకటేష్, తెలిపారు.

ఉత్తమ అవార్డు అందుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్

విశాలాంధ్ర-పుట్లూరు: పుట్లూరు మండల పరిధిలోని అరకటవేముల గ్రామ సచివాలయానికి చెందినటువంటి వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రతిమ పెన్షన్ల పంపిణీ విషయంలో జిల్లాలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ చేతుల మీదగా బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డ్ అందుకున్నారు. ప్రతిమ మాట్లాడుతూ తమ ప్రతిభను గుర్తించి అవార్డు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఇకనుంచి మరింత ఉత్సాహంగా విధులు నిర్వహిస్తానని తెలియజేశారు.

ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-యాడికి: మండలానికి సంబంధించిన ప్రజలు గత కొన్ని నెలల నుండి ఆధార్ సేవలు సరిగ్గా అందుబాటులో లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని సోమవారం జనసేన మండల కన్వీనర్ తహసీల్దారుకు దృష్టికి తీసుకెళ్లారు.కావున అధికారులు చొరవ తీసుకొని వీలైనంత త్వరగా కొత్త ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తాహసీల్దారుకు శ్రీనివాసులు కు వినతిపత్రం అందించారు.